వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 87 శుక్రవారం | 29 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



2లో..

# పర్యాటకానికి నెలవు ఓరుగల్లు

తెలంగాణ వచ్చాకే మన చరిత్రకు గుర్తింపు

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



# ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

## సీఎస్ శాంతి కుమారి

త్వరలో జరుగనున్న ఎన్నికలకు ఉన్నతాధికారులు సిద్ధంగా ఉండాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు. శుక్రవారం అత్యవసరంగా కీలక అధికారుతో ఆమె భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కేంద్ర ఎన్నికల అధికారులు హైదరాబాద్ పర్యటనకు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి సీఈసీ టీం నగరంలోనే ఉంటుందని తెలిపారు. కేంద్ర ఎన్నికల అధికారులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో పాటు సీనియర్ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్నందున వాటిపై అవగాహనా కలిగి ఉండాలని నిర్దేశించారు. పోలింగ్ కేంద్రల్లో కనీస సౌకర్యాలు అందించేలా చూడాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు.

**- వరంగల్ వాయిస్, హైదరాబాద్**

# వరంగల్ చాంబర్ @75




వివరాలు 2లో..

## రేపు, ఎల్లుండి వజ్రోత్సవ వేడుకలు

నభూతో.. నభవిష్యత్ అన్న చందంగా ఏర్పాట్లు

హాజరు కానున్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు

తరలి రానున్న వ్యాపారులు, రైతులు

ఒంటరి శక్తి ఎంతైనా తక్కువే.. అది బలంగా మారినా ప్రయోజనం కొంత మేరకే. విడివిడిగా ఉన్నప్పుడు అసాధ్యంగా ఉన్నది..కలివిడిగా మారితే ముమ్మాటికీ సుసాధ్యమే. ఒక్కరి పనికి శ్రమ ఎక్కువ, సమష్టి ప్రయత్నం విజయానికే మక్కువ.. అనే మాటలే వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు పునాదిరాళ్లుగా మారాయి. రైతులు, వ్యాపారుల ప్రయోజనాలే లక్ష్యంగా 1948 సెప్టెంబర్ 28న ఓరుగల్లు గడ్డపై పురుడు పోసుకున్న వరంగల్ వర్తక సంఘం ఇంతింతై వటుడింతై అన్న చందంగా తన సామ్రాజ్యాన్ని దశదిశలా విస్తరించింది. చాంబర్ ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 'నభూతో.. నభవిష్యత్' అన్న చందంగా ఈ నెల 30, అక్టోబర్ 1వ తేదీన రెండు రోజుల పాటు వజ్రోత్సవ వేడుకలు నిర్వహించేందుకు చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ నేతృత్వంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. - వరంగల్ వాయిస్, కాశిబుగ్గ



8లో

# గణపయ్యా.. మన్నించు

బల్దియా నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం

## బాలుడి హత్య కేసులో..

# నిందితుడికి మరణ శిక్ష

మహబూబాబాద్ కోర్టు సంచలన తీర్పు

మూడేళ్ల క్రితం ఘటన

8లో



# వరంగల్ చాంబర్ @ 75

**రేపు, ఎల్లుండి వజ్రోత్సవ వేడుకలు**

**నభూతో.. నభవిష్యత్ అన్న చందంగా ఏర్పాట్లు**

**హాజరు కానున్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు**

**తరలి రానున్న వ్యాపారులు, రైతులు**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఒంటరి శక్తి ఎంతైనా తక్కువే.. అది బలంగా మారినా ప్రయోజనం కొంత మేరకే. విడివిడిగా ఉన్నప్పుడు అసాధ్యంగా ఉన్నది..కలివిడిగా మారితే ముమ్మాటికీ సుసాధ్యమే. ఒక్కరి పనికి శ్రమ ఎక్కువ, సమష్టి ప్రయత్నం విజయానికే మక్కువ.. అన్న మాటలకు ఉదాహరణే వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ. వ్యాపారస్తులు, రైతులకు ప్రయోజనం చేకూర్చడంతోపాటు, సమాజ సేవ చేయాలనే సంకల్పం వారందరినీ కలిపింది. మనసుపెట్టి ఆలోచించారు. కలిసి కట్టుగా ఉంటే అందరికీ కలిసొస్తుందని భావించారు. వ్యాపారుల మధ్య ఐక్యతతోపాటు రైతులు, వ్యాపారుల మధ్య సఖ్యతకు కృషి చేశారు. అందుకు వ్యాపార, వాణిజ్య వర్గాలను ఒక్కటి చేశారు. గడ్డి పోచలన్నీ కలిపి తాడుగా మార్చినట్టు.. చేయిచేయి కలిపి సంఘంగా మార్చారు. ఇది దినదినాభివృద్ధి చెంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కన్నుల పండువగా వజ్రోత్సవ వేడుకలు నిర్వహించేందుకు పాలకవర్గం సిద్ధపడింది. ఈ నెల 30న చాంబర్ కార్యాలయం ఎదుట వజ్రోత్సవ వేడుకల ప్రారంభోత్సవం నిర్వహించడంతోపాటు అక్టోబర్ 1వ తేదీన వరంగల్ ఏనుమాముల గ్రేన్ మార్కెట్ లో ముగింపు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు చుట్టు పక్కల ఉన్న జిల్లాలకు చెందిన రైతులు, వ్యాపారులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

## 1948లో ఆవిర్భావం..

ఓరుగల్లు గడ్డపై 1948 సెప్టెంబర్ 28న వరంగల్ వర్తక సంఘం ప్రారంభమైంది. 1950లో దీనిని పునర్వ్యవస్థీకరించిన వర్తక సంఘం ప్రతినిధులు ప్రభుత్వ ఆమోదం పొందారు. ఈ వర్తక సంఘం మొదట్లో నగరంలోని ఆర్యవైశ్య భవనంలో ఉండేది. శాశ్వత భవనం నిర్మించేంత వరకు వర్తక సంఘం అక్కడే కొనసాగింది. 1967 జులై 24న ఈ సంఘం చాంబర్ ఆఫ్ కామర్స్ గా అవతరించింది. ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల చట్టం (1962) ప్రకారం 2001 జనవరి 10న వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీగా మార్చబడింది. ఆరున్నర దశాబ్దాల క్రితమే శాశ్వత భవనం నిర్మించాలని చాంబర్ బాధ్యులకు ఆలోచన కలిగింది. 1967 డిసెంబర్ 27న ఇరుకుల్ల సోమలింగం కుటుంబ సభ్యుల నుంచి 555 చదరపు గజాల స్థలాన్ని రూ.12వేలకు కొనుగోలు చేశారు. 1969 సెప్టెంబర్ 4న అప్పటి వరంగల్ కలెక్టర్ దొరైస్వామి చాంబర్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయగా, 1971 ఆగస్టు 16న అప్పటి వరంగల్ కలెక్టర్ వేణుగోపాల్ నూతన భవనాన్ని ప్రారంభించారు.

## రైతులు,వ్యాపారులకు మధ్య వారధిగా..

బుడిబుడిగా మొదలై నడక మెరుపు వేగంగా ప్రయాణించే స్థాయికి ఎదిగిన గొప్పదనం వరంగల్ చాంబర్ ది. వయసు పెరుగుతుంటే మనిషి అనుభవం సముపార్జించుకున్నట్టే.. చాంబర్ ఒక్కో మెట్టు ఎక్కుతూ నూతనోత్తేజాన్ని సముపార్జించుకొని కొత్తరూపుతో నడకను మార్చుకుంటోంది. సిల్వర్ స్థానాన్ని పదిలం చేసుకుని, గోల్డెన్ మార్కుతో గర్వంగా తలెగరేసి, డైమండ్ ఉత్సవాలతో దశదిశలా ఖ్యాతిని చాటుకుని, ప్లాటినంతో ఖండాంతరాలకు వ్యాప్తి చెందింది. ఎందరో ఉన్నతులు, మరెందరో మహోన్నతులు తమ సర్వశక్తులు ఒడ్డి ఇంతటి గుర్తింపునకు చేసిన కృషి అజరామం. 2023 సెప్టెంబర్ 28తో 75 వసంతాలు పూర్తి చేసుకుని తన స్వతంత్రతను ఎక్కడా కోల్పోకుండా రైతులకు, కార్మికులకు, వ్యాపార దిగ్గజాలకు, వాణిజ్యమండళ్ల పెద్దలకు అనుసంధానంగా నెరుపుతున్న దౌత్యం మాటలకు అందనిది. ఒక్క పూటలో ఒడవనిది. సహృద్భావంతో కలిసిపోయే వ్యవసాయ, కార్మిక, వ్యాపార వర్గాలకు సంధాన కర్తగా శక్తివంచన లేకుండా




చేదోడువాదోడుగా నిలుస్తూ రెంటిని రెండు కళ్లుగా కాపాడుకుంటున్న చాంబర్ చరిత్ర నభూతో నభవిష్యత్.

## సావనీర్ విడుదల..

వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా నిర్వహించనున్న వజ్రోత్సవ వేడుకల్లో ప్రత్యేక సావనీర్ ను విడుదల చేయనున్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ స్థాపించిన నాటినుంచి ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులతోపాటు, సహకరించిన వారందరి సేవలను గుర్తిస్తూ రూపొందించిన ప్రత్యేక సంచికను మంత్రుల చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. వరంగల్ వర్తక సంఘం అనే మొక్కగా పురుడు పోసుకున్న ఒక నాన్ ఆర్గనైజింగ్ వ్యవస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అనే మహా వృక్షంగా మారి ఎందరినో అక్కున చేర్చుకోవడంతోపాటు మరెందరికో జీవితాలను ప్రసాదించింది. రైతులు, కార్మికులు, వ్యాపార వర్గాలకు వారధిగా కీలక పాత్ర పోషిస్తున్న చాంబర్ తన నడకలో ఎన్నో కీలక ఘట్టాలను లిఖించుకొంది. ఎన్నెన్నో మరపురాని ఘటనలను సొంతం చేసుకుంది. వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా రూపొందించిన 'సావనీర్'కు సీనియర్ జర్నలిస్ట్, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి ప్రధాన సంపాదకులుగా, మరో సీనియర్ జర్నలిస్ట్ చేలిక రాజేంద్ర ప్రసాద్ సహ సంపాదకులుగా వ్యవహరించారు.

## అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు..

వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూలతును మంత్ర ముగ్ధులను చేయనున్నాయి. అదే విధంగా రైతులు, వ్యాపారులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు మంత్రుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేయనున్నారు. కన్నుల పండువగా జరుగనున్న ఈ కార్యక్రమంలో రైతులు, వ్యాపారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

### జయప్రదం చేయండి..

**– బొమ్మినేని రవీందర్, అధ్యక్షులు, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ**



నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన తర్వాత 1948 సెప్టెంబర్ 28న తమ సమైక్యతను చాటుతూ ఓరుగల్లు పట్టణంలో వర్తక సంఘం పురుడు పోసుకున్నది. కాల క్రమేణా అది చాంబర్ ఆఫ్ కామర్స్.. ఆ తర్వాత చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీగా నూతనత్వంతో అలరారుతూ ముందుకు సాగుతోంది. ఎందరో త్యాగధనుల ప్రోత్సాహంతో 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2023 సెప్టెంబర్ 30, అక్టోబర్ 1న రెండు రోజులపాటు నిర్వహించనున్న 'ప్లాటినం జూబ్లీ' ఉత్సవాల్లో మూడు తరాల కుటుంబ సభ్యులు, వ్యాపార, వాణిజ్య వర్గాలు, పారిశ్రామిక వేత్తలు, కార్మికులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.

# పర్యాటకానికి నెలవు ఓరుగల్లు

**తెలంగాణ వచ్చాకే మన చరిత్రకు గుర్తింపు**

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**వరంగల్ వాయిస్, కాజీపేట :** ఓరుగల్లు పర్యాటకానికి నెలవని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఇక్కడ చారిత్రాత్మక కట్టడాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు అనేకం ఉన్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చాకే మన చరిత్రకు సరైన గుర్తింపు లభించిందన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా వందాలాది ఏళ్ల చరిత్ర కలిగిన బోడగుట్ట వద్ద తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రెక్కింగ్, అడ్వంచర్ క్లబ్ ను వినయ్ భాస్కర్ ప్రారంభించారు. అన్విత, అనంద్, అఖిల్, రాకేష్ వంటి ఔత్సాహికుల సహకారంతో ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్ నిర్వహించారు. సమైక్య రాష్ట్రంలో వివక్షకు గురైన అనేక చారిత్రాత్మక ప్రదేశాలను స్వరాష్ట్రంలో అభివృద్ధి చేసుకున్నామన్నారు. నగరంలోని జైన్ టెంపుల్, పద్మాక్షి టెంపుల్, భద్రకాళి టెంపుల్ లను అభివృద్ధి చేశామన్నారు. బోడగుట్ట ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. నగరం ఇప్పటికే ఎడ్యుకేషనల్ హబ్, కల్చరల్ హబ్, స్పిరుచువల్ హబ్, మెడికల్ హబ్, ఐటీ హబ్‌గా మారిందన్నారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా భద్రకాళి బండ్ వద్ద బోటింగ్‌ను సైతం శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, కార్పొరేటర్లు, బీఆర్ ఎస్ నాయకులు, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.



# 6న తూర్పులో కేటీఆర్ పర్యటన

**సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నన్నపునేని**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అక్టోబర్ 6వ తేదీన ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పురస్కరించుకుని శుక్రవారం ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ ను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఉన్నారు.

# కొడకండ్లలో తండా బాట

**వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో శుక్రవారం తండా బాటలో భాగంగా రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విస్తృతంగా పర్యటించారు. కొడకండ్ల మండలం గిర్ని తండ, మైదం చెరువు తండ, చెరువు ముందు తండ, బొడోని కుంట తండ, రామేశ్వరం, కడగుట్ట తండ, హక్య తండాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తండాల్లోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు భారీ ఎత్తున మంత్రి ఎర్రబెల్లికి డప్పు చప్పుల్లు, డీజే సౌండ్, కోలాటాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లడూతు తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తండాలో ఇంటింటికీ మిషన్ భగిరథ పథకం ద్వారా మంచి నీళ్ళు అందించిన మహానుభావుడు కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రంలో మెడికల్ హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో నీరు నిల్వ ఉంటుందని, దాంట్లో దోమలు వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. దోమ కాటుతో డెంగీ, మలేరియా, మెదడు వాపు వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలన్నారు. గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి, ప్రజలందరికీ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, వైద్యా సిబ్బంది బి.జెస్సికా, టి.దేవేంద్ర, ఆశావర్కర్లు, మాధవి, శారద, యాదలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలో శుక్రవారం మండల ప్రజా ప్రతినిధులు, గులాబీ పార్టీ శ్రేణుల మధ్య ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీకి బొకే అందించి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మామిడి అశోక్, గ్రామ సర్పంచులు పోతు సుమలత రమణారెడ్డి, బొమ్మకంటి సాంబయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గాజె రాజేందర్, పైడి, పార్టీ నాయకులు కోయిల తిరుపతి, మంద మల్లయ్య, యువజన నాయకులు గుర్రం సుధాకర్, దాసి శ్రావణ్, సౌల కిష్టయ్య, శంకరాచారి, సోషల్ మీడియా నాయకులు సుమన్, వినయ్, రవీందర్, రైతు బంధు కోఆర్డినేటర్లు, అన్ని అనుబంధ కమిటీల అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, అన్ని వర్గాల ప్రజలు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా వరికేల కిషన్ రావు



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా వరికేల కిషన్ రావును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీహరి రావు మాట్లాడుతూ వరికేల కిషన్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్తగా ఏర్పడిన జిల్లా కమిటీలను రాష్ట్ర కమిటీ అనుమతితో ఏర్పాటు చేసుకొని రైతు సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వరికేల కిషన్ రావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల పక్షన నిలబడి రైతులకు ఏ అన్యాయం జరిగిన తమ సంఘం తరపున వారి సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో పర్యటించిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటనలో భాగంగా గ్రామంలో రూ.4 కోట్ల 10లక్షలతో వేంకటేశ్వర్లపల్లి నుంచి నార్లాపూర్, వేంకటేశ్వర్లపల్లి నుంచి మర్రిపల్లిగూడెం, వేంకటేశ్వర్లపల్లి నుంచి నర్సింగపురం వరకు నూతన బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు,కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనుల ప్రారంభం..**

మండలంలోని నార్లాపూర్ గ్రామంలో శుక్రవారం పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ.25 కోట్లతో నార్లపూర్ నుంచి పరకాల వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు, రూ.18కోట్ల 52లక్షలతో పెద్దవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళల కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మహిళలతో మాట్లాడారు.



**బీఆర్ఎస్ లోకి చేరికలు..**

నడికుడ మండలం వేంకటేశ్వర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ రజాక్, మహమ్మద్ ఆదంసాబ్, రంజాన్, మహమ్మద్ షేక్ మహమ్మద్, మహమ్మద్, రజాక్, రహీమ్, రాజ్ మహమ్మద్, ఖరీం, జిలానీ, రఫీ, విక్రమ్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### కార్పొరేటర్ పల్లం పద్మా రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జీడబ్ల్యూఎంసీ మేయర్, కమిషనర్, బయాలజిస్ట్ ఆదేశానుసారం 32వ డివిజన్ కార్పొరేటర్ పలం పద్మా రవి ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛతా హి సేవా ఇండియా గార్బేజ్ చెత్తతో పోరాటం కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ ఏరియాలో కార్పొరేటర్ ఆర్పీలు, ప్రజలతో కలిసి రోడ్లు ఊడ్చి చెత్త తీశారు. ప్రజలకు పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే ప్రతి ఒక్కరూ ఏ అనారోగ్యం రాకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహానగరపాలక సంస్థ సానిటరీ సూపర్ వైజర్ మాదాసి సాంబయ్య, అర్బన్ మలేరియా హెల్త్ ఇన్ స్పెక్టర్ మధుకర్, హెచ్ఐలు రవి రాజ్, శ్యాం కుమార్, సానిటరీ జవాన్ ఓరుగంటి జీవన్ కుమార్, ఆర్పీలు లావణ్య, కృష్ణవేణి, శిరీష, జి.కవిత, ఈ.కవిత, మహానగరపాలక సంస్థ సిబ్బంది, అర్బన్ మలేరియా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్




**వరంగల్ వాయిస్, తూర్పు కోట :** మన పరిసర ప్రాంతాలను మనమే శుభ్రం చేసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా డివిజన్ లోని మహిళా సంఘాలు, పారిశుద్ధ కార్మికులు, ఆర్పీలు, రిటైర్ ఎంప్లాయిస్, యువత కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా రోడ్లు ఊడ్చి, గడ్డి పీకి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ అక్టోబర్ 1న ఉదయం 10గంటలకు 1గంటపాటు స్వచ్ఛ కార్యక్రమం చేయాలనీ, ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన, పరిసరాల శుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ యువత, మహిళా, సీనియర్ సిటీజన్స్, తదితరులు అందరు పాల్గొనాలని కోరారు. సీజనల్ వ్యాధులు, డెంగి, మలేరియా తదితర వ్యాధులు పరిసరాలు శుభ్రం లేకపోవడంతోనే వస్తున్నాయని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు విజయ్, నాయకులు వాసుదేవ్, చందర్, రాంబాబు, కర్ణాకర్, ధర్మరాజు, అమర్, సోమశేఖర్, ప్రభాకర్, సీవో ప్రవీణ్, ఆర్పీలు రాజమణి, కల్పన, కవిత, లత, జాన్సీలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

### నివాళులర్పించిన రైతు సంఘాల నాయకులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ వ్యవసాయ రంగ పితామహులు ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ విశ్వనాథన్ కు రైతు సంఘాల నాయకులు నివాళులర్పించారు. నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో శుక్రవారం చందాకాంతయ్య విగ్రహం వద్ద స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ అర్థ శతాబ్దానికి పైగా వ్యవసాయ రంగంలో ధనిక దేశాలకు దీటుగా వ్యవసాయ రంగంలో అధిక దిగుబడిలిచ్చే వరి గోధుమ వంగడాలను తయారు చేసిన ఘనత స్వామినాథన్ కు దక్కుతుందని వారు అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో రైతుల పంటకు గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వాలు చట్టం చేయాలని ఆయన పరితపించారని తెలిపారు. రైతు ప్రయోజనాల కోసం ముందుగా కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశారని వారన్నారు. రైతుల పంట ఉత్పత్తి వ్యయంపై కనీసం 150శాతం వారికి దక్కేలా చూడాలని కూడా ఆయన కోరారని వారన్నారు. ఆయన చేసిన సిఫార్సులను అమలు చేయకుండా కేంద్రంలో అధికారం వెలగబెట్టిన పార్టీలు చెత్త బుట్టలో పడేసేశాయని వారు ఆరోపించారు. భారత వ్యవసాయ రంగంలో రైతుల అభివృద్ధి కోసం




స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా రైతు సంఘాల నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఎంసీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, సుంచు జగదీష్, బొల్లు ఎల్లయ్య, గంద్రతి హరిబాబు, ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షను రద్దు చేయాలి

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరులోని స్థానిక విశ్రాంతి భవన్ లో టెట్ అభ్యర్థులు ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మారపు పవన్ కుమార్ పాల్గొని మాట్లాడారు. గత కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్షలో 4లక్షల 30 వేల మంది టెట్ పరీక్ష రాస్తే అందులో 3లక్షల మంది టెట్ లో అర్హత సాధించలేక పోయారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం లక్ష మంది మాత్రమే అర్హత సాధించారంటే 84 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం ప్రభుత్వం టెట్ అభ్యర్థులకు కేవలం 45 రోజులు మాత్రమే సమయం ఇవ్వడం వలన సమయం సిలబస్ చదవడానికి సరిపోకపోవడం వలనే టెట్ లో క్వాలిఫై కాలేకపోయారని తెలిపారు. దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహిస్తూ మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలని ధర్మారపు పవన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో గ్రూప్ 1పరీక్ష నిర్వహించి మూడు సార్లు రద్దుచేసి పరీక్షకు 4నెలలు గడువు పొడిగించారు. గ్రూప్ 2పరీక్షకి మరో 2నెలలు గడువు పొడిగించారు. ఇన్ని పరీక్షలకు సరైన సమయం కేటాయించి టెట్ పరీక్షకు ఎందుకు పొడిగించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం 3లక్షల మంది




టెట్ అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరైంది కాదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గారె గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నెమ్మది వెంకన్న, జిల్లా కోశాధికారి మహంకాళి అశోక్, అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు రాయిశెట్టి రాజశేఖర్, మండల ఉపాధ్యక్షుడు బండ కిరణ్, టెట్ అభ్యర్థులు గండమళ్ల భాస్కర్, తండ సురేష్, మంజుల, అమృత, రాణి, చైతన్య, యుగేందర్ రెడ్డి, గూడెల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిళ్లతోనే గుండె జబ్బులు

### చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కనీస వ్యాయామం చేయకపోవడం, చెడు అలవాట్లు, మానసిక ఒత్తిళ్లు వంటివి గుండె జబ్బులకు కారణమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ చౌరస్తా నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు 2కే రన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫ్రీ హెల్త్ క్యాంపును వినయ్ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఓ సర్వే ప్రకారం రాష్ట్రంలో 24శాతం షుగర్, 14 శాతం బీపీ కేసులు ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. ప్రభుత్వం బీపీ, షుగర్ మందులను ఉచితంగా అందిస్తున్నదని వెల్లడించారు. ఈ ప్రాథమిక దశలోనే బీపీ, షుగర్‌లను గుర్తించి చికిత్స తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక రోగాలకు కారణం అవుతున్నాయన్నారు. వాటివల్ల గుండె, కిడ్నీలు, కాలేయం వంటి ముఖ్యమైన అవయవాలు దెబ్బతింటున్నాయని చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బందిపాల్గొన్నారు.

## మహిళల హక్కులను కాలరాస్తున్న బీజేపీని గద్దె దించాలి

### ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** మండలంలో మహిళల హక్కుల్ని కాలరాస్తున్న బీజేపీని గద్దె దించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు. అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే ఐద్వా ర్యాలీని జయప్రదం చేయాలని, జనగామలో ప్రారంభమైన జీపు జాత 2వ రోజు మధ్యాహ్నం 12గంటలకు రఘునాథపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల మీద హింస, హత్యలు, అత్యాచారాలు దాడులు పెరిగాయన్నారు. ముఖ్యంగా మైనర్ బాలికలపై హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర ప్రదేశ్ అత్యాచారాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల స్వేచ్ఛ, స్వాతంత్రాలపై, బతుకుదెరువుపై ముందెప్పుడు లేనివిధంగా దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే ఐద్వారా ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, కార్యదర్శి ఎండీ షబానా, చీర రజిత, మోకు భవాని, బి అంజమ్మ, ఈ కళ్యాణి, డి రాములమ్మ, జయ, స్వరూప, సుజాత, రాజమ్మ, ప్రజాసంఘాల నాయకులు పొదల నాగరాజు, గంగాపురం మహేందర్, శాగ సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ అజెండా



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ ప్రజలకు ఎప్పుడూ అండగా నిలిచేది, వారి శ్రేయస్సు కోరేది ఒక్క కేసీఆర్, గులాబీ జెండా మాత్రమేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 133మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.1 కోటి 33 లక్షల 15వేలకు పైగా విలువచేసే చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, తెలంగాణ ప్రజల సంక్షేమమే కేసీఆర్ అసలు అజెండా అని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటీఐతో మంచి ఉపాధి అవకాశాలు

### ఆర్‌డీడీ సీతారాములు



**వరంగల్ వాయిస్, కాజీపేట:** ఐటీఐ తర్వాత యువతకు ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని ఆర్.డీడీ సీతారాములు అన్నారు. శుక్రవారం కాజీపేట్ లోని విక్టరీ ఐటీఐ కళాశాల ఐటీఐ విద్యార్థులకు ప్రిన్సిపల్ ఫుల్ల కుమార్ జూరి అధ్యక్షతన స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ డీడీ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్) సీతారాములు, సుధీర్ కుమార్ లు హాజరై 2021-23 సంవత్సరంలో చదివిన 1 ఐటీఏ ఆల్ ఇండియా ట్రేడ్ టెస్ట్, జులై 2023 లో పాస్ అయిన విద్యార్థులకు ఐటీఐ ప్రిన్సిపల్ ఫుల్ల కుమార్ ఆధ్వర్యంలో ఆర్ డీడీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీఐ తర్వాత కావాల్సినంతగా ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు శ్రీరామోజు శిరీష్ కుమార్, ప్రమోద్, ప్రశాంత్ , వినయ్, సుమతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతతోనే ఆరోగ్యం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం డివిజన్ లోని కరీమాబాద్ రామస్వామి టెంపుల్ వద్ద జరిగిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రారంభించారు. పచ్చదనంతో నిండి ఉండి పరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించగలుగుతున్నారన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలు అంటు వ్యాధులు ప్రబలి అనారోగ్యంతో ఆసుపత్రి పాలవుతున్నారని పేర్కొన్నారు. చెత్తాచెదారన్ని ఎక్కడబడితే అక్కడ వేయకుండా డబ్బాలలో వేసుకొని స్వచ్ఛ వాహనంలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహానగరపాలక సంస్థ సూపర్ వైజర్ మాదాసు సాంబయ్య, ఇన్ స్పెక్టర్ వెంకన్న, ప్రభుత్వ ఉన్నత పాఠశాల టీచర్ శోభారాణి, సీఓ సునీత, స్థానికులు మరుపల్ల గౌతం, వంగరి సురేష్, చీర రమేష్, ఆర్పీలు అంగన్వాడీ టీచర్స్, జవాన్లు సతీష్, ప్రశాంత్, ఓబీలు, పొదుపు గ్రూప్ సభ్యులు, ఎన్ సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట రోడ్డు ప్రమాదం

### అక్కడికక్కడే వ్యక్తి మృతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక కలెక్టర్ బంగ్లా ఎదుట శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతి వేగంతో వస్తున్న ఓ లారీ టీవీఎస్ ఎక్సెల్ పై వెలుతున్న ఓ వ్యక్తిని వెనుక నుంచి ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## హమారా హిందుస్థాన్ వినాయక మండపంలో చీఫ్ విప్ ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట పట్టణంలోని 47వ డివిజన్లో హమారా హిందుస్థాన్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో 12వ రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ హమారా హిందుస్థాన్ అసోసియేషన్ వారు 25ఫీట్ల భారీ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. అలాగే యువత భక్తిశ్రద్ధలు, సామాజిక సేవలు చేయాలని, నేటి పౌరులే రేపటి దేశ భవిష్యత్తు అని కాజీపేటలోని వినాయక మండపాలలో పూజలు చేసిన ప్రతి భక్తునికి గణనాథుడు ఆశీర్వదించి వారి కోరికలు నెరవేర్చాలని వినాయకుడిని వేడుకున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తో పాటు కార్పొరేటర్లను హమారా హిందుస్థాన్ ఉత్సవ కమిటీ దేవుని సన్నిధిలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, గబ్బెట శ్రీనివాస్, సిరిమళ్ల దశరథం, కొండ్ర శంకర్, పొన్నం రవి, తండమల్ల వేణు, కుమ్మరి రాజకుమార్, దువ్వ నరేష్, ఎస్కే మహమూద్, సిరిల్ లారెన్స్, మర్యాల కృష్ణ, గోల్కొండ రాంబాబు, హమారా హిందుస్థాన్ కమిటీ సభ్యులు నార్లగిరి వినయ్, రూంజు శివ, జోసెఫ్ మారియో, రజినీకాంత్, వినయ్, సాయికుమార్, ఆమని, నాగపూరి అరవింద్, నాగపూరి వెంకటేష్, గంటే కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలపై నిర్లక్ష్యంగా ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో లక్ష మందికి పైగా ఉన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రెండు వారాలకు పైగా నిరవధిక సమ్మెలో ఉంటూ వివిధ రూపాల్లో ఆందోళన సాగిస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఐఎఫ్ టీయూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆరెల్లి కృష్ణ, ఎం శ్రీనివాసులు విమర్శించారు. కనీస వేతనాలు, ఉద్యోగాల రెగ్యులరైజేషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. భారత రాజ్యాంగం, దాని ఆధారంగా వచ్చిన చట్టాలకు భిన్నంగా పాలకుల పాలనా విధానాలు ఉన్నందున కార్మికుల న్యాయమైన సమస్యలను పట్టించుకోవట్లేదని వారు తెలిపారు. ఉన్నతమైన ఆశయంతో శిశు, మాత సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఐసీడీఎస్ క్రమంగా రద్దు చేయాలని లక్ష్యంతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందులో భాగమే అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది జీతభత్యాలను, వారి ఇతర మౌలిక సౌకర్యాలను, సంక్షేమాన్ని ఆలోచించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పసిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందించవలసిన పౌష్టికాహారానికి సంబంధించిన నాణ్యమైన, అవసరమైన సరుకులను ఇవ్వకపోవడం, మినీ కేంద్రాలను ఏర్పాటు చేసి సిబ్బందిపై పలు రకాల అదనపు భారాలను మోపడం తదితర విధానాల ద్వారా ప్రయత్నం చేస్తుందని శ్రీనివాస్, కృష్ణ లు ఆరోపించారు. జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించి వారి డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎస్ కె ముక్తార్ పాష మూడో వర్ధంతి సభ సెప్టెంబర్ 30న వరంగల్ అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని, ఈ వర్ధంతి సభకు 300 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా అఖిలభారత ఐఎఫ్ టీయూ అధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వరరావు హాజరవుతారని వారు చెప్పారు. గ్రామపంచాయతీ కార్మికులు ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గతంలో 36 రోజులు పాటు నిరవధిక సమ్మె చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా వారి పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో, బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుందని, మరల గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెలోకి వెళ్లే ప్రమాదం ఉందని అందులో భాగంగానే అక్టోబర్ 5న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వారు చేపట్టారని ఐఎఫ్ టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తెలియజేశారు. వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగుల దయాకర్, నున్న అప్పారావును పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్అండ్ హెల్పర్స్ 19రోజులుగా ,మధ్యాహ్నభోజనకార్మికులు9రోజులుగా, ఆశా వర్కర్లు 5రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే కాంట్రాక్టు విధానం ఉండదని చెప్పిన ముఖ్యమంత్రి మాటకు కట్టుబడి కాంట్రాక్టు విధానం రద్దు చేసి అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.26,000 రూపాయల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఆరు నెలలుగా ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా గౌరవ వేతనం మూడు వేల రూపాయలు తక్షణమే ఏరియర్స్ తో సహా ఇవ్వాలన్నారు. తక్షణమే ఆయా జాయింట్ యాక్షన్ కమిటీల నాయకులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మెలను విరమింప చేయాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న ఎన్నికలలో మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

# తపాల శాఖ ఆధ్వర్యంలో మేరా మిట్టి-మేరా దేశ్



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, తపాల శాఖ ఆధ్వర్యంలో మేరా మిట్టి-మేరా దేశ్ కార్యక్రమం శుక్రవారం పర్వతగిరి మండలం, కొంకపాక, చౌటపల్లి గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర సంగతం సహకారంతో అమరవీరుల త్యాగాలకు గుర్తుగా మేరా మిట్టి- మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరవీరులైన దాస్యం ఆళ్వారు, దాస్యం రంగయ్య, దాస్యం తిరుపతయ్య, రాయబారపు లక్ష్మీపతి, పిల్లలమర్రి వెంకటేశం, అల్లాడి రామయ్య, బోయినపల్లి వెంకటరామయ్య, బోయినపల్లి ఎల్లయ్య, పాకాల రామయ్య కుటుంబ సభ్యులతో ఈ మేరా మిట్టి- మేరా దేశ్ కార్యక్రమం మేళా తాళాలతో అట్టహాసంగా మట్టి కా నమన్ వీరోన్ కా వందన్, అమృత కలశ యాత్ర కొంకపాక గ్రామంలో చేపట్టారు. ఈ యాత్రలో గ్రామ సర్పంచ్ వర్కాల రమేష్, ఎంపీటీసీ కరిమిల్ల మోహనరావు, కొంకపాక గ్రామ పెద్దలు, తపాల కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు

## పుట్ట మధు ఆరోపణలపై కాంగ్రెస్ నేతల ఫైర్



**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జెన్ కో ఏర్పాటులో 400 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని, అందులో మంథని శాసనసభ్యుడు ప్రధాన పాత్ర పోషించారని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నేతలు ఖండించారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి, డీసీసీ ఎస్సీ సెల్ విభాగం చైర్మన్ దండ్రు రమేష్, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట రాజబాబు గౌడ్, కాటారం, మహాదేవపూర్, పలిమల ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, బన్సోడ రాణి భాయ్, కురుసం బుచ్చక్క, మహాదేవపూర్, మహా ముత్తారం జడ్పీటీసీలు గుడాల అరుణ, లింగమల్ల శారద, పీసీసీ మహిళా విభాగం కార్యదర్శి ఆంగోతు సుగుణ, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, కాటారం, మలహర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బడితల రాజయ్య, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్, డీసీసీ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు వంశవర్ధన్ రెడ్డి, సర్పంచ్ బాసాని రఘువీర్, ఎస్సీ సెల్ నాయకులు రమేష్, మాజీ ఎంపీటీసీ అశోక్, కొట్టే ప్రభాకర్ తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్ చేపడుతున్న పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పై చేస్తున్న అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మబోరని కాంగ్రెస్ పార్టీ నేతలు ఖరాఖండిగా తేల్చి చెప్పారు. వాస్తవ విరుద్ధమైన ఆరోపణలతో, పబ్బం గడుపుకోవడమే పుట్ట మధు లక్ష్యంగా పెట్టుకున్నాడని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. జెన్ కో ఏర్పాటు విషయంలో భూపాలపల్లి పరిసరాలలో బొగ్గు బావులు, వాటికి అనుకూలత కలిగి ఉండడం వల్లనే అక్కడ జెన్ కో కంపెనీని ఏర్పాటు చేశారనే విషయం అధికారిక సమాచారం అని ప్రజలు గుర్తించాల్సిన అవసరమని కాంగ్రెస్ నేతలు విపులీకరించారు. మంథని ప్రాంతానికి వచ్చిన ప్రతి ప్రభుత్వ కార్యాలయాలను, వాటితో పాటు మరిన్ని కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని వారు పునరుద్ఘాటించారు. తమ ప్రాంతం నుంచి తరలిపోవడానికి ఏనాడు కూడా తాము కలలో కూడా ప్రయత్నం చేయలేదని కాంగ్రెస్ నేతలు విస్పష్టంగా పేర్కొన్నారు. లేనిపోని మాటలతో ప్రజలను అయోమయానికి గురి చేయాలని, ఒత్తిడితో ఉన్న పుట్ట మధు కాంగ్రెస్ పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. జెన్ కో ఏర్పాటు ఎప్పుడు అయ్యిందో తేదీలు కూడా తెలియని నాయకులు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారు.

# బాల సదనాలను చట్ట ప్రకారం నిర్వహించాలి

## జిల్లా సంక్షేమాధికారి నాగేశ్వర రావు



**వరంగల్ వాయిస్, కాటారం :** జిల్లాలోని బాలసదనాలను చట్ట ప్రకారం నిర్వహించాలని జిల్లా సంక్షేమాధికారి నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం కాటారంలోని తిమోతి బాయ్స్ హోంను జిల్లా స్థాయి తనిఖీ కమిటీతో కలిసి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సంబంధిత రికార్డులను, బాలలకు కల్పించిన వసతులను వారికి అందించబడుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ మాట్లాడుతూ బాలసదనాలను 'బాలల న్యాయ చట్టం 2015' ప్రకారం జిల్లా స్థాయి తనిఖీ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేసి తదుపరి నివేదికను కమిషనర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం, శీతాకాలాల్లో పిల్లలకు విష జ్వరాలు, దగ్గు, జలుబు, ఎలెర్జీ, అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, వాటి బారి నుంచి పిల్లలను రక్షించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వసతి గృహంలోని గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆశ్రమ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు దామోదర్, సుధాకర్, జిల్లా ఇంచార్జి బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, బాలల పరిరక్షణ అధికారి జి.రాజ కొమురయ్య, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సెలర్లు యం.శైలజ, తిరుమల, ఆశ్రమ నిర్వాహకులు డేవిడ్ మార్క్, హృదయానంద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల అభినందన సభ



**వరంగల్ వాయిస్, మరిపెడ :** తెలంగాణ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాద్ జిల్లా నూతన కార్యవర్గ అభినందన సభను మరిపెడ మండలం కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ అభినందన సభకు రాష్ట్ర యూనియన్ నాయకులు మరిపెడకు రానున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తనూరు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో అభినందన సభ సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అభినంద సభకు ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొంతు రమేష్, రామ్ నారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాడి పెల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ, కే.కుమారస్వామి, గుంటి విద్యాసాగర్, బండి సంపత్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, నార్లగిరి యాదగిరి, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి సదయ్య, మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి శ్రీహరి, కోశాధికారి వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. అలాగే ప్రజా ప్రతినిధులు కూడా హాజరవుతారని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మరిపెడ మండల జర్నలిస్టు అభినందన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా లచ్చయ్య, మండల అధ్యక్షులు షేక్ సత్తార్ పాషా, ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, కోశాధికారి పి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా, గౌరవ సలహాదారులు రియాజ్ పాషా, కార్యవర్గ సభ్యులు తిరుమల రావు, వేణు, గోవర్ధన్, అశోక్, లక్ష్మీనారాయణ, షాన్వాజ్,ఉపేందర్, చింత వెంకటేష్, బోడ శ్రీనివాస్, తిరుపతి నాయక్, వెంకన్న, తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛతా హి సేవ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా వరంగల్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 13వ డివిజన్ ఎల్బీనగర్ లోని మాసుం ఆలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి విచ్చేసి విద్యార్థులతో కలిసి శ్రమ దానం చేసి పిచ్చి చెట్లను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, మునిసిపల్ అధికారులు శానిటర్ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్, సానిటర్ జవాన్లు సాంబరాజు, రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
శుక్రవారం 29, సెప్టెంబర్ 2023
www.warangalvoice.net

# వినాయక నిమజ్జన కార్యక్రమంలో మేయర్ దంపతులు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** వరంగల్ జిల్లా 66వ డివిజన్ హసన్ పర్తి లో మార్కండేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాల నుంచి వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. హసన్ పర్తి మార్కండేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల పూజలు ఘనంగా నిర్వహించి గురువారం సాయంత్రం వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ వరంగల్ మేయర్ దంపతులు గుండు సుధారాణి ప్రభాకర్ పాల్గొన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ హసన్ పర్తి లో మార్కండేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23 సంవత్సరాల నుంచి వినాయక నిమజ్జనం కార్యక్రమన్ని ఘనంగా నిర్వహిస్తున్న వారికి అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ ద్వారా నిమజ్జనానికి అన్ని ఏర్పాటు చేశామని, ఇకముందు మార్కండేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమానికి నా వంతు సహాయ సహకారంఅందిస్తానని అన్నారు. అనంతరం విగ్రహ దాత మార్కండేయ యూత్ సభ్యులకు, గణనాథుడికి నవరాత్ర పూజలకు ఆర్థికంగా సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ వెంకీ, 66వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మార్కండేయ యూత్ అధ్యక్షుడు చంద గోపి తదితరులు పాల్గొన్నారు.

# సాయం కోసం ఎదురుచూపు

## ఎంబీబీఎస్ సీట్ సాధించి ఫీజు కట్టలేని స్థితిలో విద్యార్థి భరద్వాజ్

## తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు



**వరంగల్ వాయిస్, మడికొండ :** సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల వర్ధన్నపేట (మడికొండ బాలుర)లో బైపీసీ చదివిన విద్యార్థి మాస్టార్ సుదగాని భరద్వాజ్ నీట్ 2023లో ప్రతిభ కనబరిచి అరుంధతి మెడికల్ కళాశాల మేడ్చల్ లో ఎంబీబీఎస్ సీట్ సంపాదించాడు. ఇతడి తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలైనందున ఇతని చదువుకు అయ్యే ఖర్చు భరించలేని స్థితిలో ఉన్నారు. ఎంబీబీఎస్ చదవడానికి అయ్యే ఖర్చు సంవత్సరానికి రూ.3లక్షలు కాగా నాలుగు సంవత్సరాలకి రూ.12లక్షలు ఖర్చు అవుతుందని, ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న భరద్వాజ్ కుటుంబం ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని ప్రిన్సిపల్ ఖుర్షీద్ తెలిపారు. ఎవరైనా దయార్ద హృదయులు భరద్వాజ్ కు సహాయం చేసి అతని చదువుకు సహకరించగలరని కోరారు. సహాయం చేయదలచిన వారు 9398422230, 7680906134 నంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

# గ్రామాభివృద్దే లక్ష్యం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని గ్రామ సర్పంచ్ జినక మణి ఇద్దయ్య అన్నారు. మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు రూ.52 లక్షల నిధులతో గ్రామంలోని అంతర్గత రోడ్ల అభివృద్ధి పనులను శుక్రవారం గ్రామ పార్టీ అధ్యక్షుడునారెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మణి ఇద్దయ్యలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో స్థానిక ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ కృషితో గ్రామ అభివృద్ధికి రూ.52లక్షల రూపాయలను నిధులు కేటాయించి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఎస్ డీఎఫ్ నిధుల నుంచి రూ. 42 లక్షలు, సీడీఎఫ్ నిధుల నుంచి రూ. 5లక్షలు, ఎన్ ఆర్ ఈజీఎస్ నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. నిధులు రాకతో గ్రామంలోని పత్రికుంటతండా, బోడతండ, తో పాటు కాలనీలలో అంతర్గత రోడ్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మా గ్రామ అభివృద్ధికి నిధులు రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయకులు వంటి కొమ్ము అప్పారెడ్డి, మాజీ సర్పంచ్ జిన్న భిక్షం, మాజీ ఉపసర్పంచ్ జిన్న లచ్చయ్య, వార్డు సభ్యులు కట్ల రవీందర్, చాందిని షరీఫ్, బి ఆర్ ఎస్ నాయకులు జిన్నా జంపయ్య, జినక నవీన్, ఉపేంద్ర చారి, హరికిషన్, పోస్టు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ అన్నదానం



**వరంగల్ వాయిస్, పరకాల :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణానికి చెందిన "బోనగాని వనజ – చంద్రమౌళి కుమారుడు బోనగాని రామ్ లక్ష్మణ్ పుట్టిన రోజు సందర్భంగా " బోనగాని రామ్ లక్ష్మణ్ " సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో ఉన్న చిన్నారులకు 251వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు ), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, ఎస్.కె ముస్తఫా, ఎండీ ఫెరోజ్, ఎండీ అఫ్రోజ్, అలువాల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన, సృజన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్ ), ఊరటి రవికుమార్, యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తీక్ పాల్గొన్నారు.

# సామూహిక సీమంతాలు



**వరంగల్ వాయిస్, పరకాల :** జాతీయ పోషణ మాసం పురస్కరించుకొని పరకాల ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో 14వ వార్డు పరిధిలోని వెలమవాడ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో స్థానిక కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, తల్లులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన పరకాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, సీడీపీఓ భాగ్యలక్ష్మి, సూపర్ వైజర్ హేమలత హాజరై గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో బండి రాణి సదానందం గౌడ్, శనిగరపు రజినీ నవీన్, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, అంగన్వాడీ టీచర్లు బండి కవిత, రజిత, సునంద, మాధవి, కరుణ, అరుణ పాల్గొన్నారు.

# ముల్కనూరు పరపతి సంఘం ఎన్నికల ప్రకటన విడుదల

**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూరు గ్రామంలో శుక్రవారం ముల్కనూరు సహకార పరపతి సంఘంలో ఐదు స్థానాల్లో డైరెక్టర్ల ఎన్నిక ప్రకటన వివరాలు తెలపడం కోసం హనుమకొండ డిప్యూటీ రిజిస్ట్రార్ ఎన్నికల అధికారి యం.నీరజ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 16 తేదీ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ పత్రాల స్వీకరణ 17న నామినేషన్ల పరిశీలన 18న ఉపసంహరణలు, 30న పోలింగ్ ఉదయం 10గంటల నుంచి 2గంటల వరకు, సాయంత్రం ఓట్ల లెక్కింపు ఫలితాలు వెల్లడి చేస్తామని 31న ఎన్నిక ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రవీంద్ర, దేవేందర్ రెడ్డి, సొసైటీ జీఎం మార్పాటి రాంరెడ్డి, జి రాజమౌళి, జె వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫొటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, మరిపెడ :** తెలంగాణ రాష్ట్ర ఫొటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6,7,8 తేదీలలో కేటీఆర్ కన్వెన్షన్ హైదరాబాద్ లో జరుగు జాతీయ స్థాయి ఫొటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ను మరిపెడ మండల ఫొటోగ్రాఫీ సంఘం అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వీరభద్ర, కోశాధికారి జాటోతు నరేష్, సంఘ సభ్యులు శ్రీకాంత్, దశరథ, అర్జున్, మధు, నరేందర్, రాజు, సుమన్ పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, మడికొండ :** గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండ, రాంపూర్ పరిధిలో రాంపూర్ చిన్న బడి నుంచి వాటర్ టాంక్ వరకు సుమారు రూ.20లక్షల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్, స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ మాట్లాడుతూ 46వ డివిజన్ లో రోడ్లు పాడైపోయిన ప్రతి చోట నూతన సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ శ్రేణులు అధికారులు, కార్యకర్తలు, స్థానిక గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు : ఎస్పీ పుల్లా కరుణాకర్

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ పుల్లా కరుణాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్ నేరమని, ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే శిక్షా అర్హులు అవుతారని హెచ్చరించారు. విద్యార్థులు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి విద్యనభ్యసించాలని ఎస్పీ కోరారు. ర్యాగింగ్ కు పాల్పడితే జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వ్యసనాలకు బానిసై విద్యార్థులు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్పీ కరుణాకర్ అన్నారు. విద్యార్థులు మొదట తాము చదువుకోవడానికి వస్తున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సరదాలకు వెళ్లి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలబడవద్దని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు దేవ్ డే, వైస్ ప్రిన్సిపల్ రఘు, చిట్యాల సీఐ వేణు చందర్, ఘనపురం ఎస్ఐ సాంబమూర్తి, డాక్టర్లు రాజేష్, ఆంజనేయ బాబు, ప్రత్యూష మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## స్టార్ హీరోకు తల్లిగా .. ప్రియమణి?

ఒకానొక సమయంలో వరుసగా లు చేస్తూ హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రియమణి. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన యమదొంగ ఈ అమ్మడికి టర్నింగ్ పాయింట్ అని చెప్పలి. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ప్రియమణికి వరస ఆఫర్స్ క్యూ కట్టాయి. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ భాషల్లోనూ లు చేసింది ప్రియమణి. అయితే రానురాను ఈ చిన్నదానికి అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. దాంతో ఇప్పుడు అడపాదడపా లు చేస్తోంది. రీసెంట్ గా వెంకటేష్ నటించిన నారప్ప లో నటించింది. అలాగే తాజాగా వచ్చిన షారుఖ్ ఖాన్ జవాన్ లో కీలక పాత్రలో కనిపించింది ప్రియమణి. ఇదిలా ఉంటే ఇప్పుడు ప్రియమణి కి సంబంధించిన ఓ వార్త ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఓ స్టార్ హీరోకు ప్రియమణి తల్లిగా నటించనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ హీరో మరెవరో కాదు తనతో కలిసి నటించిన ఎన్టీఆర్. ఎన్టీఆర్ కు ప్రియమణి తల్లిగా నటిస్తున్నారంటూ చక్కర్లు కొడుతున్నాయి. దేవరంలో ప్రియమణి తారకు కు తల్లిగా కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది.

## పది రెడ్ బుల్స్ తాగిన ఎనర్జీ..

డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, హీరో రామ్ పోతినేని కాంబినేషన్ లో 2019లో ఇస్మార్ట్ శంకర్ సినిమా రిలీజ్ అయ్యింది. రామ్ పోతినేని, పూర్తిగా పూరి మార్క్ హీరోగా మారిపోయి సిక్స్ ప్యాక్ చేసి మాస్ లుక్ లోకి వచ్చేసాడు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత లైగర్ కోసం దాదాపు మూడేళ్ల సమయాన్ని కేటాయించిన పూరి.. ఇప్పుడు మళ్లీ సంవత్సరం లోపే సినిమా కంప్లీట్ చేసి ఆడియెన్స్ ముందుకి తీసుకురాబోతున్నాడు. 2024 మార్చి 8న డబుల్ ఇస్మార్ట్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ముందుగానే అనౌన్స్ చేసి రెగ్యులర్ షూటింగ్ ని స్టార్ట్ చేసాడు పూరి జగన్నాథ్. పది రెడ్ బుల్స్ తాగిన ఎనర్జీని ఒక్క సినిమాతో ఇవ్వడానికి ప్రిపేర్ అవుతన్న ఈ కాంబినేషన్ రీసెంట్ గా ఫారిన్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకొని వచ్చింది. ఆ తర్వాత ముంబై షెడ్యూల్ ని కూడా పూర్తి చేసాడు పూరి. ఈ షెడ్యూల్ లో ఒక సాంగ్ కూడా షూటింగ్ జరిగిందని సమాచారం. ఈ ఏడాది చివరికల్లా షూటింగ్ పూర్తి చేయాలని ఫిక్స్ అయిపోయాడట పూరి. లేటెస్ట్ గా ఈరోజు పూరి జగన్నాథ్ బర్త్ డే కావడంతో సంజయ్ దత్, రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ ఉన్న ఫోటోని మేకర్స్ రిలీజ్ చేసారు. ఈ పోస్టర్ ని చూస్తుంటే రీసెంట్ గా ముంబైలో జరిగిన సాంగ్ షూటింగ్ నుంచి తీసినట్లు ఉంది. రామ్ పోతినేని, సంజయ్ దత్ లు ఒకే స్టైల్ ఆఫ్ కాస్ట్యూమ్ లో ఉన్నారు, మే బీ ఇది ఆ ఇద్దరి మీటింగ్ పాయింట్ లో వచ్చే సాంగ్ అయి ఉండొచ్చు.






## గ్లామర్ డోస్ పెంచేస్తోన్న బిగ్ బాస్ బ్యూటీ..

స్రవంతి చొక్కారపు .. బిగ్ బాస్ గేమ్ షోకు వెళ్లే ముందు వరకు ఈ భామ గురించి ఎవవరికి పెద్దగా తెలియదు. హౌస్ లోకి వెళ్లిన తర్వాత ఈ చిన్నది ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ యంగ్ బ్యూటీ తనకు పెళ్లయిందని చెప్పి అందరికి షాక్ ఇచ్చింది. బిగ్ బాస్ గేమ్ లో తనదైన ఆట తీరుతో ప్రేక్షకులను మెప్పించింది. కానీ టాప్ 5 వరకు ఉండలేక పోయింది. కానీ ఉన్నన్ని రోజులు తన స్ట్రాటజీలతో పాటు గ్లామర్ పరంగాను ప్రేక్షకులను ఆకట్టుకుంది స్రవంతి చొక్కారపు. ఇక బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ అమ్మడి క్రేజ్ భారీగా పెరిగింది. సోషల్ మీడియాలో ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా విపరీతంగా పెరిగిపోయింది. దాంతో సోషల్ మీడియా వేదికగా అభిమానులను ఆకట్టుకునే పనిలో పడింది. పెళ్ళైనా కూడా ఏమాత్రం తరగని అందంతో ప్రేక్షకులను కవ్విస్తుంది. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. అందాలు ఆరబోస్తూ వావ్ అనిపిస్తుంది ఈ వయ్యారి. తాజాగా స్రవంతి షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తున్నాయి. డిఫరెంట్ డ్రసింగ్ లో ఫోటోలకు ఫోజులిచ్చింది స్రవంతి. ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ అమ్మడి గ్లామరస్ ఫోటోలకు నెటిజన్స్ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు.

## ఓటీటీ స్ట్రీమింగ్ పై "స్టే"



అఖిల్ అక్కినేని, సాక్షి వైద్య జంటగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఏజెంట్ సినిమా ఈ ఏడాది ఏప్రిల్ 23 న రిలీజ్ అయి భారీ పరాజయాన్ని అందుకుంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లాంటి హిట్ తరువాత పాన్ ఇండియా సినిమాగా ఏజెంట్ ను మొదలుపెట్టగా అఖిల్ కష్టపడి బాడీ పెంచాడు. సినిమా మొదలుపెట్టినప్పటినుంచి ఎన్నో వాయిదాల తరువాత ఏప్రిల్ లో రిలీజ్ అయ్యింది. అయితే సినిమా ఓటీటీ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నా అది కూడా వాయిదాల మీద వాయిదాలు పడుతూనే వస్తుంది. అనుకోని విధంగా ఈ సినిమా ఓటిటీ డేట్ ను అనౌన్స్ చేశారు. ఏజెంట్ డిజిటల్ హక్కులు సోనీ లివ్ సొంతం చేసుకున్న క్రమంలో సెప్టెంబర్ 29 నుంచి సోనీలివ్ లో ఏజెంట్ స్ట్రీమింగ్ కానుందని అనౌన్స్ చేశారు. అయితే వైజాగ్ కు చెందిన పంపిణీదారుడు బత్తుల సత్యనారాయణ (వైజాగ్ సతీష్,) ఈ సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కుల విషయంలో అన్యాయం జరిగిందని, నిర్మాత అనిల్ సుంకర తనని మోసం చేశారని పేర్కొంటూ న్యాయం కోరుతూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ వేశారు. ఆయన వాదనలు విన్న తర్వాత ఈ నెల 29 న ఏజెంట్ చిత్రం ఓటిటి లో స్ట్రీమింగ్ కాకుండా కోర్టు స్టే (యధాతథస్థితి) ఇచ్చిందని అడ్వకేట్ కేశాపురం సుధాకర్ తెలిపారు. దీంతో అభిమానులకు మరోసారి ఈ సినిమా రిలీజ్ విషయంలో షాక్ తగిలిందని చెప్పొచ్చు.



# గణపయ్యా.. మన్నించు

## బల్దియా నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గణపతి నిమజ్జన ఏర్పాట్లలో బల్దియా అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఎక్కడా కనీస ఏర్పాట్లు కూడా చేయని గ్రేటర్ పాలకవర్గం నిమజ్జనానికి రూ. 1.25కోట్లను ఖర్చు చేశామంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. ఆది గురువుగా పూజలందుకునే గణపయ్యకు జరిగిన ఈ అపచారం ఊరికే పోదంటూ పండితులు హెచ్చరిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు భక్తులచే విషేశ పూజలందుకున్న గణనాధుడిని నీటిలో నిమజ్జనం చేయాల్సి ఉంటుంది. అందుకు కావాల్సిన ఏర్పాట్లు బల్దియా పాలకవర్గం చేపట్టాలి. వారం, పది రోజుల ముందుగానే నగరంలోని ఎన్ని చెరువుల్లో నిమజ్జనం నిర్వహిస్తున్నాం..వాటిలో నీటి నిలువలు ఎలా ఉన్నాయని చూసుకోవాల్సిన బల్దియా ఇంజనీర్ల నిర్లక్ష్యమే ఈ అపచారానికి కారణమంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో చెరువులు, కుంటలు జల కళ సంతరించుకున్నాయని గొప్పగా చెప్పుకునే నేతలు ఒక్కసారి చిన్నవడ్డేపల్లి చెరువును సందర్శించాలని స్థానికులు కోరుతున్నారు. ఇదేనా కేసీఆర్ చెప్పిన జల కళ అంటూ ప్రశ్నిస్తున్నారు. భగవంతుడిని తీసుకెళ్లి బయట పడేసినట్లుగా వ్యవహరించిన బల్దియా అధికారులు, సిబ్బందితోపాటు మేయర్, పాలకవర్గం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

### మేయర్ దీనికి బాధ్యత వహించాలి :

**– కనుకుంట్ల రంజిత్ కుమార్, బీజేపీ ఉపాధ్యక్షులు**



బల్దియా పాలకుల పనితీరు హిందూ సంప్రదాయాలను కించపరిచే విధంగా ఉందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ ఆరోపించారు. నీటిలో నిమజ్జనం చేయాల్సిన వినాయకులు తగినంత నీరు లేక తేలి ఉండడం దురదృష్టకరమన్నారు. ఇందుకు మేయర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు.

## హనుమకొండలో
# అతి పెద్ద వాసవిమాత విగ్రహం
### శ్రీ ముక్కామల శ్రీవాసవీ మోక్షస్థాన మహాశక్తి పీఠాధీశ్వరులు శ్రీధర్ స్వామీ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచంలోనే అతిపెద్ద 149 అడుగుల వాసవిమాత విగ్రహాన్ని హనుమకొండలో నిర్మిస్తున్నామని, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి విశ్వరూపం త్వరలో సాక్షాత్కరించబోతోందని శ్రీ ముక్కామల శ్రీవాసవీ మోక్షస్థాన మహాశక్తి పీఠాధీశ్వరులు శ్రీధర్ స్వామీ వెల్లడించారు. భాద్రపద పౌర్ణమి శుక్రవారం ములుగు రోడ్డులోని వాసవిమాత దేవాలయంలో అత్యంత వైభవంగా కోటి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అశేషంగా హాజరైన మహిళలనుద్దేశించి శ్రీధర్ స్వామీ ప్రసంగిస్తూ తొలుత పెనుగొండ, తరువాత రాజమండ్రిలో అతి పెద్ద విగ్రహం నిర్మించాలనుకున్నా సాధ్యం కాలేదని, మూడో ప్రయత్నంగా హనుమకొండలో సాధ్యం అయిందని వెల్లడించారు. వరంగల్, హన్మకొండ, కాజీపేట త్రినగరం భక్తికి, ఆధ్యాత్మికతకు నిలయం కాబట్టే అమ్మవారు ఇక్కడ కొలువు తీరబోతోందన్నారు. . ఈసందర్భంగా నాలుగు వేల మంది భక్తులకు మహాన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తాటికొండ సత్యనారాయణ, అంచూరి శ్రీనివాస్, అడ్డగుడి భాస్కర్, హేముచందర్, బి.రాజన్న, వి.విశ్వనాథ్, జి.నాగేశ్వర్ రావు, కె.శ్రీనివాస్, కృష్ణమూర్తి, దివ్వెల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క వ్యక్తి..111 డాక్టరేట్లు

### అత్యంత ప్రతిభాశాలి డాక్టర్ సాగి సత్యనారాయణ
### గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** స్వల్ప వ్యవధిలో అనేక గ్రంధాలు రాసిన జ్ఞానయోగి వివిధ అంశాలకు సంబంధించి డాక్టర్ సాగి సత్యనారాయణ ప్రతిభాపాఠవాలకు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ గుర్తింపు లభించింది. భారత ప్రతిభారత్న అంటూ ఆస్కార్ సంస్థ ఆయనపై ప్రశంసల జల్లు కురిపించింది. వివిధ అంశాలపై ఆయన రాసిన పుస్తకాల పేర్లను ప్రస్తావిస్తూ 2020 డిసెంబర్ 25న ఆస్ట్రేలియాలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారం ప్రకటించింది. ఈ మేరకు ఆస్కార్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ డైరెక్టర్ గాఫ్లీ ఓ పత్రం పంపారు. ప్రతిభ అనేక మందికి ఉండొచ్చు. అయితే అసాధారణ ప్రజ్ఞ అనేది దేవుడిచ్చిన ఓ తిరుగులేని వరం. అది అతికొద్దిమందికే సొంతం. ఆ కోవకే చెందుతారు మల్కాజ్‌గిరి నివాసి డాక్టర్ సాగి సత్యనారాయణ. వైద్యుడిగా కొనసాగుతూనే మూడు దశాబ్దాల కాలంలో ఆధ్యాత్మికం, వైద్యం, జ్యోతిష్యం,యోగ తదితర అంశాలపై తెలుగు ఆంగ్ల భాషల్లో 180 పుస్తకాలు రచించారు. వీటిద్వారా ఇప్పటివరకు నాలుగు గిన్నిస్ రికార్డులను దక్కించుకున్నారు.



తొలి గిన్నిస్ రికార్డును 2016 జనవరి 28న అందుకోగా రెండోది అదే ఏడాది ఆగస్టులో వచ్చింది. మూడో గిన్నిస్ రికార్డును 2019 అక్టోబర్ 3వ తేదీన దక్కించుకున్నారు. 2022 ఆగస్టు 22న నాలుగోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించారు. ఇప్పటివరకు అత్యధికంగా 180 గ్రంధాలను రచించారు. మొత్తం 111 డాక్టరేట్లను ఆయన సొంతం చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యధిక డాక్టరేట్లను సాధించిన గొప్ప వ్యక్తిగా నిలిచారు.

## బాలుడి హత్య కేసులో..
# నిందితుడికి మరణ శిక్ష
### మహబూబాబాద్ కోర్టు సంచలన తీర్పు
### మూడేళ్ల క్రితం ఘటన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ లో మూడేళ్ల క్రితం తొమ్మిది సంవత్సరాల బాలుడు దీక్షిత్ రెడ్డి కిడ్నాప్, హత్య కేసులో నిందితుడు మంద సాగర్ కు మరణ శిక్ష విధిస్తూ శుక్రవారం జిల్లా కోర్టు సంచలన తీర్పు నిచ్చింది. కోర్టు తీర్పుపై దీక్షిత్ రెడ్డి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేయడంతోపాటు న్యాయ దేవత, పోలీసుల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. వివరాల్లోకి వెళితే..మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణ కాలనీలో నివాసముంటున్న జర్నలిస్ట్ కుసుమ రంజిత్ రెడ్డి-వసంత దంపతులు కుమారుడైన దీక్షిత్ రెడ్డి 18 అక్టోబర్ 2020 సాయంత్రం 5 గంటల సమయంలో కాలనీ పిల్లలతో కలిసి ఆడుకుంటున్నాడు. శనిగపురం గ్రామానికి చెందిన మంద సాగర్ స్థానికంగా ఉంటూ ఆటో మొబైల్ షాప్ నడుపుకుంటున్నాడు. ఆర్థికంగా ఉన్న దీక్షిత్ రెడ్డిని కిడ్నాప్ చేసి పెద్ద మొత్తంలో డబ్బు గుంజాలని కుట్ర పన్నిన మంద సాగర్ ఆయిల్ డబ్బాలు తీసుకరావాలి అని మాయ మాటలు చెప్పి బాలుడిని తన బండిపై ఎక్కించుకొని తాళ్ళ పూసపల్లి దగ్గర ఉన్న దానమయ్య గుట్టపైకి తీసుకెళ్ళి నిద్ర మాత్ర ఇచ్చి గొంతు పిసికి చంపి పెట్రోల్ పోసి తగుల బెట్టాడు. తర్వాత రంజిత్ రెడ్డికి ఫోన్ చేసి రూ.45లక్షలు డిమాండ్ చేశాడు. అదే రోజు రాత్రి 10.30 గంటలకు బాలుని తల్లిదండ్రులు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి నిందితుడిని గుర్తించి జైలుకు తరలించారు. కేసు విచారణ పూర్తి కావడంతో తాజాగా మహబూబాబాద్ జిల్లా కోర్టు నిందితుడు మంద సాగర్ కు మరణ శిక్ష విదిస్తూ తిర్పు వెలువరించింది.

# కార్డియాక్ శిబిరాన్ని సందర్శించిన బండా ప్రకాశ్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని సంరక్ష సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ లో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కార్డియాక్ వైద్య శిబిరాన్ని శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ శుక్రవారం సందర్శించారు. తను కూడా వైద్య పరీక్షలు చేసుకోవడంతోపాటు రోగులతో ముచ్చటించారు. హాస్పిటల్ లోని డయాలసిస్ వార్డును సందర్శించి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ వైద్య సేవలపై ఆరా తీశారు. సంరక్ష హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తన సన్నిహితుడు పున్నమాచారి గత నాలుగు రోజుల క్రితం పక్షవాతానికి గురై సంరక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ అజిత్ మహమ్మద్, డాక్టర్ బందెల మోహన్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పోలా నటరాజ్ లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

# మాటేడులో ఝాన్సీరెడ్డి పర్యటన



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సీరెడ్డి శుక్రవారం తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో పర్యటించారు. ఇదే గ్రామానికి చెందిన కొండ సారయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఝాన్సీరెడ్డి పరామర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి ఇటీవల బైక్ ప్రమాదంలో స్వల్పంగా గాయపడగా ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామంలో ఇటీవల మరణించిన మంగమ్మ కుటుంబాన్ని, తొర్రూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల్ ప్రెసిడెంట్ సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు టౌన్ ప్రెసిడెంట్ సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, కాందాటి అచ్చిరెడ్డి, కాందాటి అశోక్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, బీసీ సెల్ నాయకుడు డీకొండ మధు, మండల నాయకుడు మితింటి హరీష్, మాటేడు గ్రామ అధ్యక్షులు నల మాస మహేష్, కానాపురం గ్రామ అధ్యక్షులు మై పాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com